


RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

## తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :129 | శుక్రవారం ఆగస్ట్ 28, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 6 | వెల-5

# భూకంపం కాదు.. హిమానీ సరస్సు బద్దలవడం వల్లే!

**నేపాల్ వరదంపై అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడి**





- లిండే నది ఉప్పొంగి భోటే కోషి నదిలోకి ఒక్కసారిగా వరద దూసుకొచ్చింది.
- భూకంపం కారణంగా కాదు.. కొండచరియలు విరిగిపడటం వల్లే ప్రకంపనలు సంభవించాయి.
- పర్వతాల నుంచి భారీ స్థాయిలో మంచు, రాళ్ల చర్యలు విరిగిపడుతున్నట్లు శాటిలైట్ దృశ్యాలు.

"అది భూకంపం కాదు.. హిమానీ సరస్సు బద్దలై, భారీ మంచు చర్యలు, రాళ్లు విరిగి పడటంతో లిండే నది ఉప్పొంగి.. భోటే కోషి నదిలోకి వరద దూసుకొచ్చింది." -- అమెరికా జియోలాజికల్ సర్వే




**వరద బీభత్సం.. సంఖ్యలు**

మరణాలు: 157 మంది

గల్లంతైన వారు: వందల సంఖ్యలో

భారతీయులు గల్లంతు: 140o

టిబెట్‌లో మృతి: 3 మంది

టిబెట్‌లో గల్లంతు: 553o

# రక్షాబంధన్

## ఈసారి ప్రత్యేకం..

**లక్ష చెట్లకు రాఖీలు కట్టనున్న గ్రామస్థులు..!**



తోబుట్టువుల చేతికి రాఖీ కట్టడం చూశాం.. మరి చెట్లకు రాఖీ కట్టడం ఎప్పుడైనా చూశారా? ఝార్ఖండ్‌లో ఈసారి రక్షాబంధన్‌కు ఇదే ప్రత్యేకత. అడవులను కాపాడటమే లక్ష్యంగా వేల మంది గ్రామస్థులు శుక్రవారం సుమారు లక్ష చెట్లకు రాఖీలు కట్టేందుకు సిద్ధమయ్యారు. 'సేవ్ ట్రీ' ప్రచారంలో భాగంగా రాష్ట్రంలోని 700 గ్రామాల్లోని ప్రజలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోనున్నట్లు అధికారులు తెలిపారు. చెట్టుకు రాఖీ కట్టిన ప్రతి ఒక్కరూ దాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేయనున్నారు. నెల రోజులపాటు సాగే ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 24 జిల్లాల్లో 3 లక్షల చెట్లకు రాఖీలు కట్టాలని అటవీశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. గుమ్లా జిల్లా జోరాడ్‌లో అటవీశాఖ అధికారి సంజీవ్ కుమార్ చెట్టుకు రాఖీ కట్టి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆయన ఆలోచనతోనే 2004లో ధన్‌బాద్ జిల్లాలో ఈ వినూత్న కార్యక్రమం మొదలైంది. ఈ ఆలోచన క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఇప్పటివరకు 12 వేలకు పైగా గ్రామాలు ఈ కార్యక్రమంతో మమేకమయ్యాయి.

# రాజధానికి మరో ప్రతిష్ఠాత్మక సంస్థ..

**అమరావతిలో NIELIT క్యాంపస్**



అమరావతి, ఆగస్టు 27: రాజధాని అమరావతిలో మరో జాతీయ విద్య సంస్థను కేంద్రం ఏర్పాటు చేయనుంది. దేశంలోనే తొలి క్వాంటమ్ - ఏఐ యూనివర్శిటీ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ని రూ.730 కోట్లతో ఏర్పాటు కానుంది. అమరావతిలో NIELIT క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. అందుకోసం 8.5 ఎకరాల్లో కేటాయించింది. అయితే సెప్టెంబర్ 13వ తేదీ నుంచి ఆంధ్రా యూనివర్శిటీలో NIELIT తరగతులు ప్రారంభం కానున్నాయి. NIELIT కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటుంది. ఈ నిధులను కేంద్ర ప్రభుత్వం 100 శాతం గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఫండ్‌లో సమకూర్చనుంది.

# రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి రాఖీ శుభాకాంక్షలు

- రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు: సీఎం రేవంత్‌రెడ్డి
- మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- మహిళల కోసం ప్రభుత్వ పథకాల అమలు
- సహోదరత్వమే గొప్ప బంధం: కేసీఆర్
- అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధం అజరామరం
- రాఖీ బంధన్ ప్రత్యేక కుటుంబ వేడుక
- సౌభ్రాతృత్వంతోనే వసుదైక కుటుంబ భావన

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో ప్రభుత్వం పథకాలు అమలుచేస్తోందని సీఎం వెల్లడించారు. రాఖీ నేపథ్యంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మానవ సంబంధాలలో సహోదరత్వం అత్యంత గొప్ప బంధం అని పేర్కొన్నారు. అక్కా తమ్ముళ్లు, అన్నా చెల్లెళ్ల అనుబంధం అజరామరం అని తెలిపారు. రాఖీ బంధన్ భారత కుటుంబ జీవనంలో ప్రత్యేక సంప్రదాయ వేడుక అని చెప్పారు. ప్రజలంతా సౌభ్రాతృత్వంతో జీవించడంతోనే వసుదైక కుటుంబ భావన పరిఢవిల్లుతుందన్నారు.



# ఓయూకు రూ.వెయ్యి కోట్లు ఇస్తానని..

**ఒక్క రూపాయి ఇవ్వలేదు: రామచందర్‌రావు**




- ఓయూకు రూ.1,000 కోట్లు ఇస్తామన్నారు
- ఏడాది గడిచినా రూపాయి ఇవ్వలేదు
- టీచర్ల జీతాలకు డబ్బులు లేవన్న సీఎం
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.15 వేల కోట్లు
- యంగ్ ఇండియా స్కూళ్లపై ప్రభుత్వ నిర్లక్ష్యం
- పాలిటెక్నిక్ కాలేజీల రద్దును వ్యతిరేకిస్తున్నాం
- విద్యార్థుల ఉద్యమానికి నైతిక మద్దతు
- విద్యార్థులను రాజకీయంగా వాడుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నాం

# తుమ్మిడిహట్టి బ్యారేజీ అంశం.. రెండు రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు




హైదరాబాద్: ప్రాణహిత నదిపై తుమ్మిడిహట్టి బ్యారేజీ అంశంపై కేంద్రం ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. సెప్టెంబర్ 1న కేంద్ర జల సంఘం ఛైర్మన్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. తెలంగాణ, మహారాష్ట్ర అధికారులు, కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తితో ఈ సమావేశం ఏర్పాటు చేయడానికి కేంద్రం ముందుకొచ్చింది.

# జెన్‌జీ ఉద్యమాలపై కాంగ్రెస్‌కు దిల్లీలో ఒక నీతి..

**తెలంగాణలో మరో నీతి: హరీశ్‌రావు**



- పాలిటెక్నిక్ విద్యార్థులపై ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోంది
- 97 జీవోను రద్దు చేయాలి: హరీశ్‌రావు
- విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్
- తెలంగాణ విద్యార్థుల ఉద్యమాలు రాహుల్ గాంధీకి కనిపించడం లేదా?
- కాంగ్రెస్‌కు దిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి
- హనుమకొండలో టీఎన్జీవోల ధర్నాకు మద్దతు
- ధర్నా నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్ట్
- సుబేదారి పీఎస్‌కు తరలింపు.. అనంతరం విడుదల

2లో

# జగన్‌కు రైతులు, బీసీలపై చిత్తశుద్ధి లేదు




సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పార్థసారథి

బెంగళూరులో సేదతీరిన జగన్‌కు ఇప్పుడే ఎల్ నినో గుర్తొచ్చిందా

నాడు బీసీ రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టులో ఎందుకు పోరాడలేదు

రాయలసీమ ప్రాజెక్టులకు జగన్ ఖర్చు చేసింది కేవలం రెండు వేల కోట్లే

# రాయలసీమ కరువుతో జగన్ రాజకీయం



- ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు
- రాయలసీమ కరువును రాజకీయాలకు వాడుకుంటున్న వైసిపి
- ఐదేళ్లలో రాయలసీమకు జగన్ ఖర్చు చేసింది రూ. 2 వేల కోట్లే
- జీవో 365తో సీమలోని 102 ప్రాజెక్టులను రద్దు చేసిన గత ప్రభుత్వం
- హంద్రీనీవాకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

2లో

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## సంక్షేమానికి నిజంగానే ఎక్కువ ఖర్చు చేస్తున్నామా?



ఒకే దేశం, ఒకే జనాభా. కానీ ఏ కొలబద్దతో చూస్తామన్నదాన్ని బట్టి దేశంలో 'పేదలు' 5.3శాతమూ కావచ్చు, 82.1శాతమూ కావచ్చు. ఈ వైరుధ్యం సంక్షేమం అవసరంపై చర్చను మరోసారి ముందుకు తెస్తోంది. ముఖ్యంగా, జాతీయ ఆహార భద్రతా చట్టానికి కేంద్ర ప్రభుత్వం 2026 జూన్‌లో ముసా యిదా సవరణ బిల్లును విడుదల చేసిన నేపథ్యంలో ఈ ప్రశ్న మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సవరణలు మంచివా కావా అనే విషయాన్ని పక్కన పెడితే, ఈ చర్చలో తరచూ వినిపిస్తున్న ప్రశ్న ఒకటుంది: 'ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ ఎదుగుతున్నవేళ, దాదాపు 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు ఇవ్వడం ఇంకా అవసరమా?'

ఈ ప్రశ్నకు ప్రధానంగా రెండు రకాల స్పందనలు వినిపిస్తాయి: ఇంత భారీ స్థాయిలో ఉచిత రేషన్ ఇవ్వడం ప్రజలను స్వయం సమృద్ధి వైపు నడిపించకుండా సంక్షేమంపై ఆధారపడేలా చేస్తోందనేది ఒక వాదన. మరోవైపు, దేశం నిజంగా అంతగా అభివృద్ధి చెందితే ఇన్ని కోట్ల మందికి ఉచిత ఆహారం ఎందుకు అవసరమవుతోందని ప్రశ్నిస్తూ, ఆర్థికవృద్ధి కథనాన్నే అనుమానించేది మరో వాదన. కానీ ఈ రెండు వాదనలూ ఒక ముఖ్యమైన విషయాన్ని మర్చిపోతున్నాయి: తీవ్రమైన పేదరికం నుంచి బయటపడటం, ఆర్థిక భద్రత సాధించడం ఒకటే కాదు. అందువల్ల ఆర్థిక వ్యవస్థ పెరుగుతూ, పేదరికం తగ్గుతున్నప్పటికీ సంక్షేమం అవసరం తప్పనిసరిగా తగ్గిపోదు.

గత రెండు దశాబ్దాల్లో భారత ఆర్థిక వ్యవస్థ గణనీయంగా పెరిగిందన్నది వాస్తవం. అదే సమయంలో పేదరికం కూడా భారీగా తగ్గింది. ప్రపంచ బ్యాంకు 2025 జూన్‌లో విడుదల చేసిన అంచనాల ప్రకారం, రోజుకు 3 డాలర్ల పేదరిక రేఖను ప్రమాణంగా తీసుకుంటే, 2011--12లో 27.1శాతంగా ఉన్న 'తీవ్రమైన పేదరికం' 2022--23 నాటికి 5.3శాతానికి తగ్గింది. కానీ కథ అక్కడితో పూర్తికాదు. పేదరికం తగ్గడం వేరు, ఆర్థిక భద్రత వేరు.

పేదరికాన్ని కొలిచేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఒకే ప్రమాణాన్ని ప్రపంచ బ్యాంకు ఉపయోగించదు. దిగువ--మధ్య ఆదాయ దేశాలకు పేదరిక ప్రమాణంగా నిర్ణయించిన 'రోజుకు 4.20డాలర్ల' లెక్కనే తీసుకుంటే, 2022--23లో భారత జనాభాలో 23.9శాతం మంది ఆ రేఖకు దిగువన ఉన్నారు. ఎగువ--మధ్య ఆదాయ దేశాలకు ఉపయోగించే 8.30 డాలర్ల ప్రమాణాన్ని తీసుకుంటే ఈ సంఖ్య ఏకంగా 82.1శాతానికి చేరుతుంది.

పేదరికానికి సంబంధించి 5.3శాతం, 23.9శాతం, 82.1శాతం అనే మూడు సంఖ్యలు ఒక కీలక వాస్తవాన్ని బయటపెడతాయి: ఏ ప్రమాణంతో కొలుస్తామన్నదాన్ని బట్టి 'పేద' అనే నిర్వచనం, ఆ పరిధిలోకి వచ్చే జనాభా -- రెండూ పూర్తిగా మారిపోతాయి. తీవ్ర పేదరిక రేఖను దాటినంత మాత్రాన కోట్లాది మంది ఆర్థిక అభద్రత నుంచి బయటపడినట్లు కాదు.

ప్రముఖ రాజకీయ ఆర్థికవేత్త, భారతీయ వ్యవహారాలపై నిపుణుడు ప్రొఫెసర్ డియెగో మయోరానో కూడా ఇదే అంశాన్ని ప్రస్తావిస్తారు. తీవ్ర పేదరికం నుంచి బయటపడినప్పటికీ, భారత జనాభాలో పెద్ద భాగం పేదరికానికి కొద్దిగా ఎగువన మాత్రమే జీవిస్తోందని; అనారోగ్యం, పంట నష్టం లేదా ఆదాయంలో అకస్మాత్తుగా వచ్చే దెబ్బలు వారిని మళ్లీ పేదరికంలోకి నెట్టగలవని ఆయన ఒక పరిశోధనా పత్రంలో పేర్కొన్నారు.

ఒక కుటుంబం అధికారికంగా దారిద్ర్య రేఖకు పైన ఉండవచ్చు. ఇంట్లో మోటార్ సైకిల్, స్మార్ట్ ఫోన్ ఉండవచ్చు. పిల్లలను ప్రైవేట్ పాఠశాలకు పంపుతుండవచ్చు. బయటకు చూస్తే అది మధ్యతరగతి కుటుంబంలా కనిపించవచ్చు. కానీ ఆ కుటుంబంలో తీవ్రమైన అనారోగ్యం, ఉద్యోగం పోవటం లేదా పంట నష్టం సంభవిస్తే? ఒక్క సంఘటనే చిన్న పొదుపును తుడిచిపెట్టి, అప్పుల్లోకి నెట్టి, ఉన్న కొద్దిపాటి ఆస్తులు అమ్ముకునేలా చేసి, ఆ కుటుంబాన్ని మళ్లీ పేదరికంలోకి తోసేయవచ్చు. అందుకే పేదరికం తగ్గడం వేరు; ఆర్థిక భద్రత సాధించడం వేరు.

ఈ ఆర్థిక అస్థిరత ఎంతమాత్రం ఊహాజనితం కాదు. 'ఇండియా హ్యూమన్ డెవలప్‌మెంట్ సర్వే' డేటాను ప్రపంచ బ్యాంకు విశ్లేషిస్తే ఒక విషయం స్పష్టమైంది-- 2005 నుంచి 2012 మధ్య 27శాతం కుటుంబాలు పేదరికం నుంచి బయటపడగా, 7శాతం కుటుంబాలు తిరిగి పేదరికంలోకి జారిపోయాయి. ఈ కోణంలోనే 80 కోట్ల ఉచిత రేషన్ లబ్ధిదారుల సంఖ్యను కూడా చూడాలి. నిజానికి ఇది ప్రస్తుత పేదరికానికి సంబంధించిన ప్రత్యక్ష అంచనా కాదు. జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం గ్రామీణ జనాభాలో 75శాతం, పట్టణ జనాభాలో 50శాతం వరకు కవరేజ్ కల్పించాలన్న నిబంధనను బట్టి, 2011 జనాభా లెక్కల ఆధారంగా ఉచిత రేషన్ లబ్ధిదారుల సంఖ్య దాదాపు 81కోట్లుగా ఉంది. కాబట్టి వీరందరినీ అత్యంత పేదలుగా చూడటం కంటే, వారిలో ఎంతమంది ఆహార భద్రత వంటి రక్షణలు లేకుండా ఒక అనారోగ్యం, ఉద్యోగ నష్టం లేదా ఆదాయపు దెబ్బను తట్టుకోగలరన్నదే అడగాల్సిన అసలు ప్రశ్న.

ఇన్ని సంవత్సరాలుగా సంక్షేమ పథకాలు అమలవుతున్నప్పటికీ ఈ అభద్రత ఇంకా ఉంటే సంక్షేమం విఫలమైందనుకోవాలా? అలా తేల్చడం తొందరపాటు. సంక్షేమం ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా భద్రమైన స్థితికి తీసుకెళ్లే ఏకైక సాధనం కాదు. ఆహార భద్రత, ఉపాధి హామీ, పింఛన్లు వంటి పథకాలు ఆర్థిక దెబ్బ వచ్చినప్పుడు కుటుంబం పూర్తిగా కిందపడిపోకుండా కనీస రక్షణను కల్పిస్తాయి. మనం గమనించాల్సింది-- ఇవి లేకపోతే ఆ కుటుంబాలు ఎంత త్వరగా అప్పుల్లోకి, ఆకలిలోకి జారిపోతాయన్నది. అందువల్ల ఒక సంక్షేమ పథకం విజయాన్ని 'లబ్ధిదారుడు ఇంకా ఆర్థిక అభద్రతలోనే ఉన్నాడా?' అనే ఒక్క ప్రశ్నతో కొలవలేం. 'ఆ పథకం లేకపోతే వారి పరిస్థితి ఎంత అధ్వానంగా ఉండేది?' అన్న ప్రశ్న కూడా అడగాలి.

దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకు స్థిరమైన ఉపాధి, తగిన ఆదాయం, అందుబాటులో వైద్యం, విద్య వంటి అంశాలు అవసరమే. సంక్షేమం వాటికి పూర్తి స్థాయి ప్రత్యామ్నాయం కాదు. కానీ ఆ స్థాయి భద్రత అందరికీ అందేంతవరకు, సామాజిక రక్షణ ఒక కీలకమైన ఆధారంగా ఉంటుంది.

మరి సంక్షేమంపై మనం నిజంగానే అధికంగా ఖర్చు చేస్తున్నామా? సంక్షేమ పథకాల పరిధి విస్తృతంగా ఉండటం వల్ల, దేశ సంపదలో అసాధారణంగా పెద్ద భాగాన్ని వాటికే ఖర్చు చేస్తున్నామనే అభిప్రాయం ఉంది. అయితే ఆర్థికవేత్త రీతికా ఖేరా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పది ప్రధాన సంక్షేమ పథకాలపై గత రెండు దశాబ్దాల వ్యయాన్ని పరిశీలించారు. వారి లెక్కల ప్రకారం, ఒక్క కోవిడ్ సంవత్సరంలో మాత్రమే ఈ పథకాల మొత్తం వ్యయం జీడీపీలో 3శాతాన్ని దాటింది. 2023--24లో జీడీపీలో వీటి వాటా దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఉన్న స్థాయికి పెద్దగా భిన్నంగా లేదు. ఈ పరిశీలన కొన్ని ప్రధాన పథకాలకే పరిమితమైనప్పటికీ ఒక ముఖ్యమైన ప్రశ్నను లేవనెత్తుతుంది: విస్తృత కవరేజ్ ఉన్నంత మాత్రాన మనం నిజంగా అధికంగా ఖర్చు చేస్తున్నట్లా?

కోట్ల మందికి ఒక పథకం చేరుతున్నప్పటికీ, ఒక్కో కుటుంబానికి అందుతున్న సహాయం వారి వాస్తవ అవసరాలతో పోలిస్తే పరిమితంగానే ఉండవచ్చు.

ఎడిటర్ చైతన్య

## రాయలసీమ కరువుతో జగన్ రాజకీయం

మొదటిపేజీ తరువాయి

**మంగళగిరి, ఆగస్టు 27 :**
రాయలసీమలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను రాజకీయ ప్రయోజనాలకు జగన్మోహన్ రెడ్డి వాడుకుంటున్నారని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులకు జగన్ కేవలం రూ. 2,000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే రూ. 13,500 కోట్లకు పైగా ఖర్చు చేసిందని, ఈ బడ్జెట్‌లో మరో రూ. 10,014 కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు.

ప్రాజెక్టుల రద్దుతో సీమకు తీరని ద్రోహం

జగన్ ప్రభుత్వం తెచ్చిన జీవో 365 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రద్దు చేసిన ప్రాజెక్టులలో 102 రాయలసీమకు చెందినవేనని కాలవ శ్రీనివాసులు తెలిపారు. హంద్రీనీవా విస్తరణ, వేదవతి, గుండ్రేవులు వంటి కీలక ప్రాజెక్టులను గత ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం హంద్రీనీవాకు ప్రాధాన్యతనిస్తూ రూ. 5,050 కోట్లకు పైగా నిధులు సమకూరుస్తోందని, మడకశిర బ్రాంచ్ కెనాల్ పనులను పునఃప్రారంభించామని వివరించారు. ఎల్ నినో అనేది ప్రపంచవ్యాప్త సమస్య అని పేర్కొన్నారు.

నీటి నిర్వహణపై తప్పుడు ప్రచారాలు తగవు

రెండు రాష్ట్రాల పత్రికల్లో భిన్న కథనాలు రాయిస్తూ ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు నిబంధనల ప్రకారమే నీటి కేటాయింపులు జరుగుతున్నాయని తెలిపారు. చంద్రబాబు సమర్థ నీటి నిర్వహణ వల్లే నేడు తాగునీటి వెసులుబాటు కలిగిందని, వచ్చే ఏడాది జూలై వరకు సరిపడా నీటిని నిల్వ చేస్తున్నామని తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలు మాని ప్రజలకు అండగా ఉండాలని హితవు పలికారు.

## జగన్‌కు రైతులు, బీసీలపై చిత్తశుద్ధి లేదు

మొదటిపేజీ తరువాయి

**మంగళగిరి, ఆగస్టు 27 :**
ప్రజా సమస్యలపై జగన్మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మీడియా ముందు కాకుండా అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి డిమాండ్ చేశారు. ఐదేళ్ల పాలనలో కరువు నివారణ చర్యలు చేపట్టని జగన్, ఇప్పుడు ఎల్ నినోపై మాట్లాడుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే ఎల్ నినోను ఎదుర్కొనేందుకు తక్కువ నీటితో పండే పంటలను, పంట బీమాను ప్రోత్సహిస్తోందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, సెప్టెంబర్ 3 నాటికి పోలవరం జలాలను ఉత్తరాంధ్రకు తెస్తున్నామని వివరించారు.

?బీసీలకు జగన్ తీరని ద్రోహం

?అధికారంలో ఉన్నప్పుడు బీసీలను విస్మరించిన జగన్, ఇప్పుడు వారిపై మొసలి కన్నీరు కారుస్తున్నారని మంత్రి మండిపడ్డారు. నామినేటెడ్ కాంట్రాక్టుల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి బీసీలను మోసం చేశారని ఆరోపించారు. కోర్టులు రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే సుప్రీంకోర్టుకు వెళ్లి పోరాడలేదని, ఫలితంగా వేలాది మంది బలహీన వర్గాల నాయకులు పదవులకు దూరమయ్యారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచీ బీసీలకు అండగా నిలిచిందని గుర్తుచేశారు.

రాయలసీమ అభివృద్ధి కూటమితోనే సాధ్యం

రాయలసీమ ప్రాజెక్టులకు జగన్ ఐదేళ్లలో కేవలం రూ. 2,000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే రూ. 13,500 కోట్లు ఖర్చు చేయడమే కాకుండా, మరో రూ. 10,000 కోట్లు వెచ్చించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. కడప స్టీల్ ప్లాంట్, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ల పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. మద్యం కేసుల్లో నిందితులను ఈడీ అరెస్టు చేస్తే, ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం తగదని తెలిపారు.

## యుద్ధ ట్యాంకులు.. సరిహద్దుల్లో ఉక్కు గోడల్లాంటివి: రాజ్‌నాథ్ సింగ్



యుద్ధ ట్యాంకులు దేశ సరిహద్దుల్లో ఉక్కు గోడల్లాంటివని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. డ్రోన్లు, క్షిపణుల పాత్ర పెరుగుతున్నప్పటికీ.. భూతల దాడుల్లో యుద్ధ ట్యాంకులు కీలకమని తెలిపారు. అవి శత్రువుల పాలిట సింహస్వప్నంలా నిలుస్తాయని, యుద్ధక్షేత్రంలో సైనికుల మనోధైర్యాన్ని పెంచుతాయని చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని 'వెహికల్ ఫ్యాక్టరీ జబల్‌పుర్'లో టీ-సిరీస్ యుద్ధ ట్యాంకుల మరమ్మతుల కోసం రూ.472 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కేంద్రానికి శంకుస్థాపన చేసిన అనంతరం రాజ్‌నాథ్ (=ుఱఅస్త్రష్ట్ర ాఱఅస్త్రష్ట్ర) ఈమేరకు ప్రసంగించారు.

"అత్యంత శక్తిమంతమైన సైన్యం కలిగిన దేశాల్లో భారత్ ఒకటి. డ్రోన్లు, క్షిపణులు, ఇతర అధునాతన సాంకేతికతలతో యుద్ధం తీరు వేగంగా మారుతోంది. అంతమాత్రాన ట్యాంకులు ప్రాధాన్యం కోల్పోయాయని కాదు. రణరంగంలో ఒకే వ్యవస్థపై ఆధారపడకుండా.. సమష్టి సామర్థ్యం కలిగి ఉండటం అవసరం. డ్రోన్లు, క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలతోపాటు ఆధునిక ట్యాంకులూ ముఖ్యమే. భూతల దాడుల్లో టీ-72, టీ-90 ట్యాంకులు ఎంతో కీలకం. దేశ సరిహద్దుల్లో అవి ఉక్కు గోడలా నిలుస్తాయి. కొత్తగా ఏర్పాటు చేయనున్న కేంద్రంలో ఏటా 80 ట్యాంకులకు మరమ్మతులు చేయొచ్చు" అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

## భూకంపం కాదు.. హిమనీ సరస్సు బద్దలవడం వల్లే: నేపాల్ వరదలపై అమెరికా

మొదటిపేజీ తరువాయి

హిమాలయ దేశం నేపాల్‌లో సంభవించిన మెరుపు వరదలు వందల కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి. భోటే కోషి నది ఉప్పొంగడంతో అనేక జిల్లాలను వరద, బురద కలిసి ముంచెత్తింది. ఈ జలప్రళయానికి మంచుకొండల్లో భూకంపమే కారణమని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, హిమనీ సరస్సు బద్దలవడం వల్లే ఈ విపత్తు (చీవజూఖశ్రీ ఖీశ్రీశీశీం) సంభవించినట్లు తాజాగా అమెరికా జియాలాజికల్ సర్వే తాజాగా వెల్లడించింది.

బుధవారం ఉదయం 8.37 గంటల సమయంలో టిబెట్‌లోని గోసాయిన్‌కుండ ప్రాంతంలో 4.4 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు తొలుత అమెరికా (ఖూూ) అధ్యయన సంస్థ అంచనా వేసింది. దాని ప్రభావంతో టిబెట్, నేపాల్ (చీవజూఖశ్రీ) సరిహద్దులోని పర్వత సమూహం నుంచి భారీ కొండ చరియ విరిగిపడినట్లు పేర్కొంది. అయితే, తాజాగా దీనిపై వివరణ ఇచ్చింది.

**పర్వతాలపై నీటి బాంబులు!**

"అది భూకంపం కాదు.. ఈ తరంగాలను దీర్ఘకాలికంగా మేం విశ్లేషించిన అనంతరం కొండచరియలు విరిగిపడటం వల్లే ప్రకంపనలు సంభవించినట్లు తేలింది. హిమనీ సరస్సు బద్దలై భారీ మంచు చరియలు, రాళ్లు పడ్డాయి. దీంతో లిండే నది ఉప్పొంగి.. బోటే కోషి నదిలోకి వరద ఒక్కసారిగా దూసుకొచ్చింది" అని అమెరికా జియాలాజికల్ సర్వే స్పష్టం చేసింది. పర్వత ప్రాంతాల నుంచి భారీ పరిమాణంలో ఉన్న మంచు, రాళ్ల చరియలు విరిగిపడుతున్నట్లు శాటిలైట్ దృశ్యాల ద్వారా తెలిసిందని నిపుణులు పేర్కొన్నారు.

**7 నిమిషాల ముందు ప్రకంపనలు**

మరోవైపు, ఈ వరదలను జర్మన్ రీసర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ విశ్లేషించింది. జల ప్రళయానికి దాదాపు 7 నిమిషాల ముందు 4.4 తీవ్రతతో ప్రకంపనలు సంభవించినట్లు తాము గుర్తించామని తెలిపింది. ఆ వెంటనే భీకర వరద నేపాల్ జిల్లాలను ముంచెత్తినట్లు పేర్కొంది.

ఈ విపత్తులో ఇప్పటివరకు 157 మంది ప్రాణాలు కోల్పోయారు. వందల మంది గల్లంతయ్యారు. వీరిలో అత్యధికులు విదేశీయులే. భారత్ నుంచి 140 మందికి పైగా వరదల్లో కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. అటు టిబెట్ వైపు కూడా వరద తీవ్రత ఎక్కువగానే ఉంది. ఆ దేశంలో ముగ్గురు మరణించగా.. 553 మందికి పైగా గల్లంతయ్యారు.

## ఓయూకు రూ.వెయ్యి కోట్లు ఇస్తానని..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ)కి రూ.వెయ్యి కోట్లు ఇస్తానని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. హైదరాబాద్ తార్నాకలోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిధులు ప్రకటించి ఏడాది గడిచినా.. రూపాయి కూడా మంజూరు చేయలేదన్నారు.

"టీచర్లకు జీతాలు ఇచ్చేందుకు డబ్బులు లేవని స్వయంగా సీఎం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దారిలోనే.. కాంగ్రెస్ ప్రభుత్వం వెళ్తోంది. విద్యార్థుల విషయంలో మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదని చెప్తూనే ఉన్నాం. పాలిటెక్నిక్ కోర్సు కూడా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సు. పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్‌లోకి వెళ్లకుండా అడ్డుకోవటం సరికాదు. మీ నిర్ణయం సరైనది అయితే.. మళ్లీ కమిటీ ఎందుకు వేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.15వేల కోట్లకు చేరాయి. యంగ్ ఇండియా స్కూల్స్ అని గొప్పగా చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. పాలిటెక్నిక్ కాలేజీలను రద్దు చేసి.. భూములు స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారు. తెలంగాణలో విద్యార్థులు వారి హక్కుల కోసం పోరాడుతున్నారు. ఇది అంతం కాదు.. ఆరంభం మాత్రమే. విద్యార్థులను రాజకీయంగా వాడుకునే కాన్సెప్ట్‌కు మేం వ్యతిరేకం. వారి ఉద్యమంలోకి మేం వెళ్లం.. నైతికంగానే మద్దతు ఇస్తాం" అని రామచందర్‌రావు తెలిపారు.

## జెన్‌జీ ఉద్యమాలపై కాంగ్రెస్‌కు దిల్లీలో ఒక నీతి..

మొదటిపేజీ తరువాయి

హనుమకొండ: పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. హనుమకొండలో పాలిటెక్నిక్ విద్యార్థులు ఆయనను కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. 97 జీవోను రద్దు చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యార్థుల ఉద్యమాలు రాహుల్ గాంధీకి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. జెన్‌జీ ఉద్యమాలపై కాంగ్రెస్‌కు దిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి ఏంటని దుయ్యబట్టారు. అంతకుముందు హనుమకొండలోని కలెక్టరేట్ వద్ద టీఎన్జీవోలు నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొని మద్దతు తెలిపారు. దీంతో ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేసి సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం విడుదల చేశారు.


## గూఢచారులు, స్లీపర్ సెల్స్‌తో.. ఎస్-400 వ్యవస్థను గుర్తించేందుకు పాక్ ప్రయత్నాలు



పాకిస్థాన్ ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అయితే, ఇందుకు సంబంధించి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా (రిటైర్డ్) కీలక విషయాలు వెల్లడించారు. ఎస్-400 క్షిపణి వ్యవస్థలను గుర్తించడానికి దాయాది దేశం ఎన్నో ప్రయత్నాలు చేసిందని, ఇందుకోసం భారత్‌లో ఉన్న పాక్ గూఢచారులు, స్లీపర్ సెల్స్‌ను యాక్టివేట్ చేసిందని చెప్పారు.

వాయుసేనలో సుదీర్ఘ కాలం సేవలందించిన మిశ్రా.. ఆపరేషన్ సిందూర్ సమయంలో వెస్ట్రన్ ఎయిర్ కమాండ్ చీఫ్‌గా ఉన్నారు. ఇటీవల ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. భారత క్షిపణి వ్యవస్థను అతిపెద్ద ముప్పుగా పాక్ భావించిందన్నారు. వాటిని గుర్తించేందుకు దాయాది దేశం అనేక ప్రయత్నాలు చేసిందని, ఇతర దేశాల నుంచి ఉపగ్రహాల సహాయాన్ని కూడా తీసుకుందని చెప్పారు. భారత్‌లో వాటి స్థావరాలను గుర్తించేందుకు స్లీపర్ సెల్స్‌నూ క్రియాశీలం చేసిందన్నారు.

## లోక్‌సభ స్థానాలు మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉండాలి.. ప్రధాని మోదీకి ఖర్గే లేఖ



నియోజకవర్గాల పునర్విభజన పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి (గ్రవీ వీశీఱ) లేఖ రాశారు. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య 543 మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల్లోనూ ఎలాంటి మార్పులు చేయొద్దని సూచించారు. డీలిమిటేషన్ దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే అత్యంత కీలకమైన విషయమని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల అభిప్రాయాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఖర్గేడిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమల్లోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా నియంత్రణకు కృషి చేసిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత రాజకీయ సంప్రదింపులు జరపాలన్నారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఆగస్ట్ 28, 2026

# బొగ్గు మైనింగ్ లో కలిసి నడుద్దాం

- కర్ణాటక జెన్కో క్యాప్టివ్ బొగ్గు గనులలో జాయింట్ వెంచరుగా పనిచేయడానికి సింగరేణి సిద్ధం
- కర్ణాటక ఇంధన మంత్రికి ప్రతిపాదించిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సానుకూలంగా స్పందించిన కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కె. జె. జార్జ్

హైదరాబాద్ ఆగస్టు 27 జన తెలంగాణ
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బెంగళూరు పర్యటనలో భాగంగా కర్ణాటక ఇంధన శాఖ మంత్రి కె.జె. జార్జ్‌తో గురువారం సమావేశం అయ్యారు . రెండు రాష్ట్రాల మధ్య ఇంధన రంగ పురోగతి, బొగ్గు సరఫరా, బొగ్గు కొనుగోళ్ళ చెల్లింపులు, సాంకేతికత మార్పిడిపై ఈ భేటీలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో కర్ణాటక అడిషనల్ చీఫ్ సెక్రెటరీ గౌరవ్ గుప్తా, సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, కెపిసిఎల్ ఎం.డి రాజేంద్ర చోళన్, కెపిసిఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ నాగరాజు, సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న, జిఎం శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు. పెరుగుతున్న విద్యుత్తు డిమాండు కు అనుగుణంగా తగినంత బొగ్గును అందించడం కోసం సింగరేణి సంస్థ కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థలు ఒక జాయింట్ వెంచర్ (సంయుక్త భాగస్వామ్యం) గా కలిసి పని చేద్దామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కె. జె. జార్జ్ కు ప్రతిపాదన చేశారు. ఎరుగుతున్న కర్ణాటక విద్యుత్ అవసరాల నేపథ్యంలో కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛత్తీస్ గఢ్, ఒడిషా రాష్ట్రాల్లో చేపట్టిన క్యాప్టివ్ కోల్ బ్లాక్ లలో బొగ్గు తవ్వకం లో అనుభవం కలిగిన సింగరేణి సంస్థతో ఆ బ్లాకుల్లో మైనింగ్ జరపడానికి ఒక జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి కలిసి ముందుకుపోతే బాగుంటుందని డిప్యూటీ సీఎం ప్రతిపాదించారు. సింగరేణి సంస్థకు బొగ్గు మైనింగ్ లో దాదాపు 137 సంవత్సరాల అనుభవం ఉందని కనుక కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ చేపట్టిన బొగ్గు బ్లాక్ లలో మైనింగ్ జరపగలదని, అలాగే కర్ణాటక రాష్ట్రానికి విద్యుత్ రంగంలో ఉన్న అపార అనుభవాన్ని సింగరేణి సంస్థ కూడా తాను చేపట్టబోయే పవర్ ప్లాంట్ ల నిర్వహణలో వినియోగించుకోవచ్చని, ఈ విధంగా ఇరు రాష్ట్రాల ప్రభుత్వ సంస్థల పరస్పర సహకారంతో అభివృద్ధి విస్తరణ లక్ష్యంగా ఒక జాయింట్ వెంచర్ సంస్థగా సింగరేణి కె.పి.సి.ఎల్ కలిపి ఏర్పడే అవకాశం పై అధ్యయనం చేయాలని సూచించారు. దీనిపై కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ కె. జె. జార్జ్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ కర్ణాటక రాష్ట్రానికి సరఫరా చేస్తున్న బొగ్గు పై కూడా చర్చించారు. కర్ణాటకలో పారిశ్రామిక ప్రగతి కారణంగా విద్యుత్‌కు విపరీతమైన డిమాండ్ పెరుగుతోందని, థర్మల్ పవర్ ప్రాజెక్టుల నిర్వహణకు తెలంగాణ నుంచి బొగ్గును నిరంతరం సరఫరా చేయాలని కర్ణాటక మంత్రి కె.జె. జార్జ్ కోరారు. ఇందుకు తెలంగాణ డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారు. కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ కేటాయింపుల మేరకు బొగ్గు సరఫరా జరిగేలా చూస్తామన్నారు. కర్ణాటక రాష్ట్రానికి సింగరేణి సంస్థ ఏడాదికి బొగ్గు లింకేజీ ద్వారా 10.54 మిలియన్ టన్నుల బొగ్గును సరఫరా చేస్తోందన్నారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం కర్ణాటకలోని ఎర్రమారుస్ థర్మల్ పవర్ ప్లాంట్ కు 5.24 మిలియన్ టన్నుల బొగ్గును పూర్తి లింకేజీ ద్వారా సరఫరా చేస్తుందని, పాక్షిక లింకేజీ తో రాయచూరు లోని థర్మల్ పవర్ ప్లాంట్ కు 3.01 మిలియన్ టన్నుల బొగ్గు, బళ్ళారి యూనిట్-3 థర్మల్ ప్లాంట్ కు 2.29 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా చేస్తున్నామని వివరించారు. రోజుకు కనీసం 4 రేకుల ద్వారా బొగ్గు సరఫరా జరుగుతోందన్నారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా 5,000 ప్రత్యేక బస్సులు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా టీజీఎస్ఆర్టీసీ విస్తృత ఏర్పాట్లు -

- మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, ఆగస్టు 27: జన తెలంగాణ
రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆగస్టు 27 గురువారం నుంచి ఆగస్టు 31 సోమవారం వరకు ప్రయాణికుల సౌకర్యార్థం 5,000 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఆగస్టు 26న మిలాద్-ఉన్-నబీ, ఆగస్టు 28న రాఖీ పౌర్ణమి, ఆగస్టు 30న ఆదివారం సెలవు రావడంతో పండుగకు ముందే ప్రయాణికుల రద్దీ ప్రారంభమవుతుందని మంత్రి తెలిపారు. అలాగే తిరుగు ప్రయాణాల రద్దీ ఆగస్టు 30 ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆగస్టు 31 సోమవారం వరకు కొనసాగే అవకాశం ఉందన్నారు.గత ఏడాది రాఖీ పౌర్ణమి సందర్భంగా 4,760 ప్రత్యేక బస్సులను నడిపించగా, ఈ ఏడాది ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 240 బస్సులను అదనంగా పెంచి మొత్తం 5,000 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు.గత ఏడాది ప్రత్యేక బస్సుల ద్వారా సుమారు 3.68 కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణించగా, అందులో 2.51 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉన్నారని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి కూడా ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రద్దీ ఉన్న ప్రాంతాలకు అదనపు బస్సులను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు.రాఖీ పౌర్ణమి, తిరుగు ప్రయాణాల రద్దీ నేపథ్యంలో అవసరమైన చోట అదనపు బస్సులను నడపడంతో పాటు ప్రయాణికుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారుమహిళా ప్రయాణికులకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం యథావిధిగా కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. పండుగ రద్దీ సమయంలో ఆర్టీసీ ఉద్యోగులు సమష్టిగా, ఓర్పుతో విధులు నిర్వహిస్తూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను వినియోగించుకుని సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన కోరారు.

# నేపాల్ వరదల ప్రభావితుల సహాయార్థం తెలంగాణ ప్రభుత్వ సమన్వయం కొనసాగింపు

హైదరాబాద్ ఆగస్టు 27, జన తెలంగాణ
దనేపాల్ మరియు పరిసర ప్రాంతాల్లో వరదల కారణంగా నెలకొన్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ హెల్ప్‌లైన్ మరియు సమన్వయ కేంద్రం, హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయం హెల్ప్‌లైన్‌తో సమన్వయంగా అవసరమైన సహాయక చర్యలను కొనసాగిస్తోంది.హెల్ప్‌లైన్ ప్రారంభించినప్పటి నుంచి కుటుంబ సభ్యులు, ఇతరుల నుంచి సమాచారం సహాయం కోరుతూ సుమారు 80 నుంచి 100 కాల్స్ అందాయి. అందిన సమాచారాన్ని ప్రాథమికంగా పరిశీలించి, ధృవీకరించిన అనంతరం 20 కేసులను తదుపరి చర్యలు చేపట్టాల్సిన కేసులుగా గుర్తించారు. ఈ కేసులు మొత్తం 23 మందికి సంబంధించినవి. వీరిలో 6 మంది తెలంగాణకు చెందినవారు కాగా, 17 మంది తెలంగాణ మూలాలు కలిగిన ఎన్ఆర్ఐలు.ఈ క్రమంలో, కైలాస మానస సరోవర్ యాత్రకు వెళ్లిన రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక వ్యక్తి సురక్షితంగా ఉన్నట్లు తాజాగా నిర్ధారణ అయింది. ఆయన తన కుటుంబ సభ్యులను కూడా సంప్రదించారుదీంతో, గుర్తించిన 23 మందిలో ఒకరు సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ కాగా, మిగిలిన 22 మంది పరిస్థితిపై సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ నిరంతర ఫాలోఅప్ కొనసాగుతోంది.సంబంధిత వ్యక్తుల్లో పలువురు నేపాల్--టిబెట్ ప్రాంతంలో ప్రయాణిస్తున్నవారు కాగా, మానస సరోవర్ యాత్రకు వెళ్తున్న లేదా తిరిగి వస్తున్న వారు కూడా ఉన్నారు. వారి చివరిగా తెలిసిన ప్రాంతాల్లో రసువా, రసువాగఢి, గ్యిరోంగ్ ప్రాంతాలు ఉన్నాయి.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, తెలంగాణ భవన్ అధికారులు తెలంగాణ సచివాలయం, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ, భారత రాయబార కార్యాలయం మరియు ఇతర సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ, సంబంధిత వ్యక్తుల ఆచూకీ గుర్తించడం, వారి క్షేమ సమాచారాన్ని నిర్ధారించడం మరియు అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు చేపడుతున్నారు.న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ పరిస్థితిని స్వయంగా పర్యవేక్షిస్తూ, అధికారుల సమన్వయ చర్యలు మరియు ఫాలోఅప్‌ను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.కుటుంబ సభ్యులు, ట్రావెల్ ఆపరేటర్లు అధికారిక వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు ధృవీకరిస్తూ, ప్రతి కేసును ప్రాధాన్యతా ప్రాతిపదికన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. అవసరమైన సహాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిరంతర చర్యలు కొనసాగిస్తోంది.

# చీన - 65 హైదరాబాద్ - విజయవాడ రహదారి 17 బ్లాక్ స్పాట్స్ పై ఓవర్లు అతి త్వరలో పూర్తి చేయాలి

**చిట్యాల ఫ్లై ఓవర్ ఈ దసరా నాటికి పూర్తి చేయాలి మిగతావి డిసెంబర్ చివరి నాటికి అందుబాటులోకి తేవాలి..సంక్రాంతికి వాహనాల రాకపోకలు సాగాలి**

**నిత్యం జరుగుతున్న ప్రమాదాలు నివారించాలంటే రహదారి విస్తరణ పనులు త్వరగా చేపట్టాలి**

**6ం2 రహదారి విస్తరణ కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశాం**

**తెలంగాణ రాష్ట్ర అభివృద్దే మా ధ్యేయం..మాకు ఎలాంటి బేషజాలు లేవు**

**రాష్టం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులతో కలిసి మరొక్కసారి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారిని కలుస్తాం..అవసరమైతే ప్రధాన మంత్రిని కలుస్తాం**

**చీన 65 విస్తరణ పనులతో పాటు ఇతర చీనా× ప్రాజెక్ట్స్ త్వరగా చేపట్టాలని కోరతా**

**- సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలపై,కొన్ని చోట్ల రహదారికి రెయిలింగ్ లేని వార్తలపై ఆరా తీసిన మంత్రి**

హైదరాబాద్: ఆగస్టు 27 జన తెలంగాణ



హైదరాబాద్ - విజయవాడ రహదారి పై నిత్యం జరుగుతున్న ప్రమాదాలతో ఇప్పటికే వేల మంది తమ ప్రాణాలను కోల్పోయారని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో గురువారం రోడ్లు భవనాల శాఖ పరిధిలోని పలు రోడ్లు, చీన ప్రాజెక్ట్స్ పురోగతిపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కోదాడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంతో పాటు ఇటీవల జరిగిన పలు ప్రమాదాలపై మంత్రి అధికారులను ఆరా తీశారు.హైదరాబాద్ - విజయవాడ రహదారిలో గుర్తించిన 17 బ్లాక్ స్పాట్స్ పై నిర్మిస్తున్న ఫ్లై ఓవర్లు,హై మాస్క్ లైట్స్ పనుల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు.దాదాపు అన్ని ఫ్లై ఓవర్లు నిర్మాణ చివరి దశలో ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు.పెద్దకాపర్తి ఫ్లై ఓవర్ ఇప్పటికే ట్రాఫిక్ అనుమతిస్తుండగా,సూర్యాపేట ఈనాడు ఆఫీస్ వద్ద ఫ్లై ఓవర్ ట్రాఫిక్ అనుమతికి సిద్ధంగా ఉందన్నారు.
చిట్యాల ఫ్లై ఓవర్ ఈ దసరా నాటికి పూర్తి చేయాలనీ,మిగతావి డిసెంబర్ చివరి నాటికి అందుబాటులోకి తేవాలని మంత్రి ఆదేశించారు. ఆ ఫ్లై ఓవర్ల నుండి ఈ సంక్రాంతికి వాహనాల రాకపోకలు సాగాలని అధికారులకు తేల్చి చెప్పారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలపై,కొన్ని చోట్ల రహదారికి రెయిలింగ్ లేని వార్తలపై ఆరా తీసిన మంత్రి..చీనా× అధికారులకు పలు సూచనలు చేశారు. మూగ జీవులు రహదారిపైకి రాకుండా రెయిలింగ్ తో పాటు,రోడ్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.నిత్యం జరుగుతున్న ప్రమాదాలు నివారించాలంటే ఈ రహదారి విస్తరణ పనులు త్వరగా చేపట్టాలన్నారు.6ం2 రహదారి విస్తరణ కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని పలుమార్లు కలిశామని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్దే తమ ధ్యేయమని,అందుకోసం తమకు ఎలాంటి బేషజాలు లేవు అని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశారన్నారు.రాష్టం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులతో కలిసి మరొక్కసారి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారిని కలుస్తాం..అవసరమైతే ప్రధాన మంత్రిని కలుస్తామన్నారు.చీన 65 విస్తరణ పనులతో పాటు,బుల్లెట్ ట్రైన్స్,ఇతర చీనా× ప్రాజెక్ట్స్ త్వరగా చేపట్టాలని కోరతామని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.సమీక్షలో ఆర్ అండ్ బి ఈఎన్సి లింగారెడ్డి,సి.ఈ లు వసంత్ నాయక్,ధర్మారెడ్డి, పలువురు చీన అధికారులు ఉన్నారు.

# పోగొట్టుకున్న/దొంగిలించబడిన మొబైల్ ఫోన్ల రికవరీ -- బాధితులకు అందజేత

హైదరాబాద్ ఆగస్టు 27 జన తెలంగాణ

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ఫిర్యాదులు మరియు జజు×= (సెంట్రల్ ఫర్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆధారంగా, రూ. 5.1 లక్షల విలువైన 34 మొబైల్ ఫోన్లను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు విజయవంతంగా స్వాధీనం చేసుకున్నారు.దర్యాప్తులో భాగంగా, సాంకేతిక మరియు దర్యాప్తు వనరులను సమర్థవంతంగా వినియోగించి, వివిధ ప్రాంతాలలో ఉన్న ఈ మొబైల్ ఫోన్లను పోలీస్ బృందం గుర్తించి రికవరీ చేసింది. స్వాధీనం చేసుకున్న ఫోన్లను ఫిర్యాదుదారులు అందించిన వివరాలతో సరిచూడటం జరిగింది.అన్ని చట్టపరమైన ప్రక్రియలు పూర్తయిన తర్వాత, ఆ మొబైల్ ఫోన్లను వాటి యజమానులకు సురక్షితంగా అందజేశారు.మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ అధికారుల సిబ్బంది సమన్వయంతో కూడిన కృషి వల్లనే ఈ మొబైల్ ఫోన్ల రికవరీ సాధ్యమైంది.ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోయినా లేదా దొంగతనానికి గురైనా వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, అలాగే జజు×= పోర్టల్ ద్వారా ఫోన్‌ను బ్లాక్ చేయాలని కోరడమైనది. దీనివల్ల ఫోన్లను గుర్తించి రికవరీ చేయడానికి వేగవంతమైన చర్యలు చేపట్టవచ్చు.

# రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ళ అనుబంధానికి ప్రతీక

హైదరాబాద్ ఆగస్టు 27 జన తెలంగాణ

రాఖీ పండుగ కేవలం అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ళ అనుబంధానికి ప్రతీక మాత్రమే కాదని ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం, బాధ్యతలకు నిదర్శనంగా భారతీయ సంస్కృతిలో ఈ పండుగకు చారిత్రక ప్రాధన్యత వున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు అన్నారు. రేపు (ఆగస్టు 28) రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ తాత్విక దృక్పథంలో అనుబంధం అనేది కేవలం రక్త సంబంధంతో మాత్రమే ఏర్పడేది కాదని, ఇరువురు వ్యక్తుల మధ్య పరస్పర విశ్వాసం, బాధ్యతలతో ఈ బంధం బలపడుతుందని మంత్రి పేర్కొన్నారు. రక్తసంబంధం లేకపోయినా ఎంతోమంది సోదరసోదరీమణులు ఈ పండుగను తమ ఆప్యాయత, అనురాగాలకు ప్రతీకగా జరుపుకుంటారని మంత్రి అన్నారు. రాఖీ కట్టడం ద్వారా సోదరి తన ప్రేమను, నమ్మకాన్ని వ్యక్తం చేస్తే, సోదరుడు ఆమెకు అండగా నిలవాలనే బాధ్యతను స్వీకరించే సంప్రదాయం ఈ పండుగలో అంతర్లీనంగా వుందని మంత్రి తెలిపారు.పరస్పరం ఒకరికొకరు అండగా నిలవడం, కష్టసుఖాల్లో తోడుగా ఉండటం అనే మానవీయ సందేశాన్ని 'రక్షాబంధన్' అందిస్తుందని మంత్రి సురేఖ వివరించారు. ప్రస్తుత సమాజంలో రాఖీ పండుగ అందించే సందేశాన్ని అందరూ అర్థం చేసుకోవాల్సి అవసరం వున్నదని మంత్రి తెలిపారు. మహిళల గౌరవం, సమానత్వం, స్వాభిమానాన్ని కాపాడుతూ వారికి అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించడమే వారికందించే నిజమైన రక్షణ అని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎంతో బాధ్యతతో ఈ పనిలో నిమగ్నమై వున్నదని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సోదరుడు తన సోదరి గౌరవం, భద్రత, అభివృద్ధికి అండగా నిలవడంతో పాటు, ప్రతి కుటుంబం ఆడపిల్లల విద్య, స్వావలంబన, సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి రూ.95 లక్షల బీమా పరిహారం

హైదరాబాద్: ఆగస్టు 27; జన తెలంగాణ



విధి నిర్వహణ అనంతరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మల్కాజిగిరి కమిషనరేట్‌కు చెందిన కానిస్టేబుల్ కంబాల శంకర్ కుటుంబానికి రూ.95 లక్షల బీమా పరిహారంను గురు వారం డిజిపి సి.వి.ఆనంద్ చేతుల మీదుగా కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు అందించారు.మల్కాజిగిరి కమిషనరేట్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కంబాల శంకర్ (31) మార్చి 28న విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా వాడపర్తి గ్రామం వద్ద అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యారు. తీవ్ర గాయాలతో తొలుత ఎయిమ్స్‌కు, అనంతరం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించగా.. మార్చి 31న మృతి చెందారు.శంకర్ జీతం బ్యాంక్ ఆఫ్ బరోడా పోలీస్ శాలరీ ప్యాకేజీ ఖాతాలో జమయ్యేది. ప్రమాదంపై బ్యాంకుకు సమాచారం అందడంతో బీమా క్లెయిమ్ ప్రక్రియ చేపట్టారు. జీటీఎల్ కింద రూ.15 లక్షలు, గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ (జీపీఏ) కింద రూ.80 లక్షలు కలిపి మొత్తం రూ.95 లక్షల పరిహారం మంజూరైంది. ఈ కార్యక్రమంలో ఐజి వెల్ఫేర్ గజరావు భూపాల్, బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్, జోనల్ హెడ్ ఎం.వి.ఎస్. సుధాకర్, ఎస్ కె ప్రసాద్, రవి పాల్గొనగా, రూ.95 లక్షల చెక్కును డీజీపీ సి.వి. ఆనంద్ చేతుల మీదుగా మృతుడి తల్లిదండ్రులకు అందజేశారు .

# ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నగర పోలీసులు పటిష్ఠ బందోబస్తు

హైదరాబాద్ ఆగస్టు 26 జన తెలంగాణ
మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్ చార్మినార్ పరిసరాల్లో నిర్వహించిన ఊరేగింపు వైభవంగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నగర పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. నగర పోలీసు కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు ఉన్నతాధికారులతో కలిసి చార్మినార్ వద్ద భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పర్యవేక్షించారు. ఊరేగింపు చార్మినార్ వద్దకు చేరుకోగానే ఆయన ముస్లిం మత పెద్దలను ఆత్మీయంగా పూలమాలలతో సత్కరించి, వారికి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఊరేగింపును ప్రశాంతంగా నిర్వహిస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం ఎల్లప్పుడూ శాంతిభద్రతలకు, పరమత సహనానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తోందని, ఇక్కడి విశిష్ట గంగా-జమునా తెహజీబ్ సంస్కృతికి ఈ వేడుకలే నిదర్శనమని కొనియాడారు. నగరంలో ఏ పండుగ జరిగినా ప్రజలు పోలీసు శాఖకు ఎంతో బాధ్యతాయుతంగా సహకరిస్తున్నారని గుర్తుచేశారు. ఈ వేడుకల నిమిత్తం సుమారు 2 వేల మంది సిబ్బందితో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఊరేగింపు మార్గంలో ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, సాధారణ ప్రజలకు, ఇతర వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కాగా ముందస్తు ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్లు వెల్లడించారు. నగర ఘన సంస్కృతి, సాంప్రదాయాలను నిలబెడుతూ ఈ పండుగను, ఊరేగింపును ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తి చేసేందుకు నిర్వాహకులు, యువత, ప్రజలు పోలీసులకు మరింత సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు సీపీ లా అండ్ ఆర్డర్ శ్రీ తఫ్సీర్ ఇక్బాల్, ఐపీఎస్, అదనపు సీపీ క్రైమ్స్ ఎం. శ్రీనివాసులు, ఐపీఎస్, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్, ఐపీఎస్, డీసీపీ టాస్క్ ఫోర్స్ వైభవ్ గైక్వాడ్, ఐపీఎస్, చార్మినార్ జోన్ డీసీపీ కిరణ్ ఖరే ప్రభాకర్, ఐపీఎస్, డీసీపీ సీసీఎస్ చైతన్య కుమార్, ఐపీఎస్, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

శుక్రవారం ఆగస్ట్ 28, 2026

# ఆరంభ లాభాలు ఆవిరి

**మార్కెట్ ముగింపు**

| SENSEX | NIFTY 50 |
|---|---|
| 77,472.94 | 24,207.75 |
| -183.15 | -126.80 |
| పాయింట్లు (నష్టం) | పాయింట్లు (నష్టం) |

ఎఫ్ఐఐల కొనుగోళ్లు రూ.502.63 కోట్లు

డిఐఐల కొనుగోళ్లు రూ.6,425.16 కోట్లు

# మార్కెట్లు.. స్వల్ప నష్టం.. ఇన్వెస్టర్లు అప్రమత్తమే!

**టాప్ నష్టాల్లో**

- ఇన్ఫోసిస్ ▼ 1.94%
- ఎయిర్‌టెల్ ▼ 1.91%
- ఎల్అండ్‌టీ ▼ 1.76%

**టాప్ లాభాల్లో**

- కోటక్ మహీంద్రా బ్యాంక్ ▲ 3.53%

వేదాంత గ్రూపు షేర్లకు కొనుగోళ్ల మద్దతు

బ్రెంట్ ముడి చమురు ధర: 1.16% తగ్గి 87.49 డాలర్లు

స్కైవేవ్ ఎయిర్ సర్వీసెస్: 5 రెట్ల స్పందన

హై-టెక్ ఇంజనీర్స్ IPOకు: 50.80 రెట్ల స్పందన

బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.493.79 లక్షల కోట్లు

**MARKET WRAP**

- గ్లోబల్ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు
- అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్‌పై ఆందోళనలు
- ఎఫ్ఐఐల విక్రయాలు కొనసాగినా, డిఐఐల కొనుగోళ్లతో నష్ట పరిమితం
- బ్యాంకింగ్, ఆటో, మెటల్ రంగాల షేర్లలో చలనం

| సూచీలు | ముగింపు | మార్పు | మార్పు % |
|---|---|---|---|
| SENSEX | 77,472.94 | -183.15 | -0.24% ▼ |
| NIFTY 50 | 24,207.75 | -126.80 | -0.52% ▼ |
| NIFTY BANK | 54,129.80 | -271.35 | -0.50% ▼ |
| NIFTY IT | 36,631.20 | -489.60 | -1.32% ▼ |

- అమెరికా ఆర్థిక డేటా విడుదలపై మార్కెట్ దృష్టి
- బ్యాంకుల త్రైమాసిక ఫలితాలు కీలకం
- చమురు ధరలు, భౌగోళిక ఉద్రిక్తతలపై నిఘా
- రాబోయే IPO\T & కార్పొరేట్ చర్యలపై ఇన్వెస్టర్ల ఫోకస్

## సెప్టెంబర్ 9న ఆపిల్ ఈవెంట్.. మట్నట్ట మట్నదటి ఫోల్డబుల్ ఐఫోన్ లాంచ్



**కుపెర్టినోలో సెప్టెంబర్ 9న ఆపిల్ మెగా ఈవెంట్**
**తొలి ఫోల్డబుల్ ఐఫోన్ ఆవిష్కరణకు సన్నాహాలు**
**పాస్‌పోర్ట్ సైజులో ఉండే ఫోన్.. తెరిస్తే చిన్న ఐప్యాడ్ తరహా స్క్రీన్**
**ఫోల్డబుల్ మార్కెట్‌లో శాంసంగ్‌కు ఆపిల్ పోటీ**
**ఐఫోన్ 18 ప్రో, ప్రో మ్యాక్స్ మోడళ్లకు కూడా లాంచ్**
**వేగవంతమైన చిప్, మెరుగైన బ్యాటరీ, అధునాతన కెమెరా ఫీచర్లు**
**సాధారణ ఐఫోన్ 18, ఐఫోన్ ఎయిర్ మోడళ్ల విడుదల వచ్చే వసంతానికి వాయిదా**
**కొత్త సీఈఓగా జాన్ టెర్నస్ తొలి పెద్ద ఈవెంట్**
**టిమ్ కుక్ స్థానంలో టెర్నస్ బాధ్యతలు**
**ఏఐ, కొత్త ప్రొడక్ట్ కేటగిరీలపై టెర్నస్ ప్రత్యేక దృష్టి**
**కొత్త ఐఫోన్‌లతో పాటు ఆపిల్ వాచ్‌లకు అవకాశం**

ఆపిల్ తన ఏడాదిలో అత్యంత ముఖ్యమైన ప్రొడక్ట్ లాంచ్ ఈవెంట్‌ను సెప్టెంబర్ 9న నిర్వహించనుంది. కాలిఫోర్నియాలోని కుపెర్టినోలో ఉన్న ఆపిల్ హెడ్‌క్వార్టర్స్‌లో ఈ వేడుక జరగనుండగా.. కంపెనీ వెబ్‌సైట్‌లో దీనిని లైవ్‌స్ట్రీమ్ చేయనున్నారు. సర్ప్రైజ్ అండ్ షైన్ అనే ఆకర్షణీయమైన ట్యాగ్‌లైన్‌తో మీడియాకు ఆహ్వానాలు పంపారు.


ఈ ఈవెంట్ ద్వారా ఆపిల్ తన మొట్టమొదటి ఫోల్డబుల్ ఐఫోన్‌ను ప్రపంచానికి పరిచయం చేయనుంది. ఇప్పటివరకు శాంసంగ్ ఆధిపత్యంలో ఉన్న ఫోల్డబుల్ మార్కెట్లోకి ఆపిల్ అడుగుపెడుతుండటం ఫ్యాన్స్ లో ఉత్కంఠను క్రియేట్ చేస్తోంది. ఐఫోన్ రాకకు దాదాపు 20 ఏళ్లు నిండుతున్న తరుణంలో వస్తున్న ఈ ఫోల్డబుల్ డిజైన్, ఐఫోన్ చరిత్రలోనే అత్యంత పెద్ద మార్పుగా నిలవనుంది. ఇది పాస్‌పోర్ట్ సైజులో ఉండి.. తెరిస్తే చిన్న ఐప్యాడ్ స్క్రీన్ అంత పెద్దదిగా మారుతుంది.

ఫోల్డబుల్ ఫోన్‌తో పాటు హై-ఎండ్ స్మార్ట్‌ఫోన్ ప్రియుల కోసం ఐఫోన్ 18 ప్రో, ప్రో మ్యాక్స్ మోడళ్లను కూడా ఆపిల్ తీసుకురానుంది. వీటిలో మరింత వేగవంతమైన చిప్స్, మెరుగైన బ్యాటరీ లైఫ్, అత్యాధునిక కెమెరా ఫీచర్లు ఉండనున్నాయి. ముఖ్యంగా పెద్ద మోడల్‌లో మెకానికల్ అపర్చర్ వంటి పెద్ద మార్పులు చేశారు. అయితే 2వ తరం ఐఫోన్ ఎయిర్ లేదా సాధారణ ఐఫోన్ 18 మోడళ్లను మాత్రం ఈ సెప్టెంబర్ ఈవెంట్‌లో విడుదల చేయడం లేదు. అమ్మకాలను ఏడాది పొడవునా స్థిరంగా ఉంచేందుకు వీటి విడుదల తేదీలను వచ్చే వసంత కాలానికి మార్చారు.

ఈ ఈవెంట్ ద్వారా జాన్ టెర్నస్ ఆపిల్ కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. గత 15 ఏళ్లుగా కంపెనీని నడిపించిన టిమ్ కుక్ స్థానంలో టెర్నస్ బాధ్యతలు చేపట్టారు. టిమ్ కుక్ సప్లై చైన్ అండ్ సేల్స్ నిపుణుడిగా పేరు తెచ్చుకోగా.. హార్డ్‌వేర్ ఇంజనీరైన టెర్నస్ కొత్త ప్రొడక్ట్ కేటగిరీలు, ఏఐ ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. ఫోల్డబుల్ ఐఫోన్ రూపకల్పనలో కూడా కీలక పాత్ర పోషించారు. సెప్టెంబర్ 9న జరిగే ఈ వేడుకలో కొత్త ఐఫోన్‌లతో పాటు ఆపిల్ వాచ్‌లు కూడా వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా స్మార్ట్ హోమ్ హబ్, హోమ్‌పాడ్ మినీ, ఆపిల్ టీవీ, అప్‌గ్రేడ్ చేసిన ఐప్యాడ్ మినీ వంటి గృహోపకరణాలను కూడా ఆపిల్ రాబోయే రోజుల్లో మార్కెట్లోకి తీసుకురానుంది. కొత్త సీఈఓ నాయకత్వంలో ఆపిల్ చేస్తున్న ఈ భారీ ప్రయోగాలు ఎలా విజయవంతం అవుతాయో వేచి చూడాల్సిందే.

# TCS టెక్కీలకు షాక్..

## మిడ్, సీనియర్ లెవెల్స్ వేరియబుల్ పే కోత




టాప్ ఐటీ దిగ్గజం ౹జూ ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి సంబంధించి మిడ్, సీనియర్ లెవెల్ ఉద్యోగుల వేరియబుల్ పే కోత విధించింది. ఆపరేటింగ్ మార్జిన్లపై ఒత్తిడి, AI రంగంలో భారీ పెట్టుబడుల కారణంగా ఈ క్వార్టర్ లో సగటున 60 నుంచి 70 శాతం మాత్రమే వేరియబుల్ పే అందించినట్లు తెలుస్తోంది. గత రెండు క్వార్టర్లలో ఇది 80 శాతం వరకు ఉండగా.. తాజా నిర్ణయంతో సీనియర్ ఉద్యోగులకు నిరాశ ఎదురైంది.

గతంలో దాదాపు రెండేళ్ల పాటు మిడ్-సీనియర్ లెవెల్ ఉద్యోగులకు కేవలం 20 నుంచి 40 శాతం మాత్రమే వేరియబుల్ పే లభించింది. ఆ పోలికతో చూస్తే ఇది మెరుగ్గానే ఉన్నప్పటికీ.. గత క్వార్టర్‌తో పోలిస్తే మాత్రం 30 నుంచి 35 శాతం వరకు తగ్గిందని ఉద్యోగులు వాపోతున్నారు. గత మూడేళ్లుగా తమకు పూర్తిస్థాయిలో 100 శాతం వేరియబుల్ పే అందడం లేదని పలువురు సీనియర్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అయితే.. టీసీఎస్ వర్క్‌ఫోర్స్‌లో అత్యధికంగా ఉండే జూనియర్ బ్యాండ్ ఉద్యోగులకు మాత్రం ఎలాంటి కోత విధించలేదు కంపెనీ. వీరికి ఎప్పట్లాగే 100 శాతం క్వార్టర్లీ బోనస్ అందిస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో కంపెనీ వార్షిక వేత పెంపును కూడా ప్రారంభించడంతో ఆపరేటింగ్ మార్జిన్లపై తీవ్ర ప్రభావం పడింది. జూన్ క్వార్టర్‌లో ఆపరేటింగ్ మార్జిన్ 24 శాతానికి పడిపోయిందని, వార్షిక ఇంక్రిమెంట్ల కారణంగా మార్జిన్లు 170 బేసిస్ పాయింట్లు తగ్గాయని టీసీఎస్ సీఎఫ్‌వో సమీర్ సేక్సారియా వెల్లడించారు. భవిష్యత్తు కోసం ఏఐ ఆధారిత సామర్థ్యాలను పెంపొందించేందుకే ఈ పెట్టుబడులు పెడుతున్నట్లు స్పష్టం చేశారు.

మరో టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ కూడా ఇదే క్వార్టర్‌లో వేరియబుల్ పేను 70 శాతానికి కుదించిన సంగతి తెలిసిందే. ఇక టీసీఎస్‌లో వేరియబుల్ పే కేవలం పనితీరుపైనే కాకుండా ఆఫీస్ అటెండెన్స్‌కు కూడా లింక్ చేసి ఉంది. మిగతా కంపెనీల మాదిరిగా హైబ్రిడ్ ఆప్షన్లు ఇవ్వకుండా.. టీసీఎస్ 5 రోజుల వర్క్ ఫ్రమ్ ఆఫీస్ నిబంధనను కఠినంగా అమలు చేస్తోంది. ఆఫీస్ హాజరు 60 శాతం కంటే తక్కువ ఉంటే వేరియబుల్ పే పూర్తిగా కట్ అవుతుంది.

పూర్తి వేరియబుల్ పే రావాలంటే ఉద్యోగులు కనీసం 85 శాతం హాజరు ఉండాల్సిందే అని టీసీఎస్ గతంలోనే వెల్లడించింది. హాజరు 75-85 శాతం ఉంటే 75 శాతం వేరియబుల్ పే, 60-75 శాతం ఉంటే కేవలం 50 శాతం మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టారు. ఏఐ టెక్నాలజీల వైపు అడుగులు వేస్తున్న టీసీఎస్ తీసుకుంటున్న ఈ కఠిన నిర్ణయాలు ప్రస్తుతం టెక్ సర్కిళ్లలో హాట్ టాపిక్‌గా మారాయి.

**మిడ్, సీనియర్ ఉద్యోగులకు 60--70% వేరియబుల్ పే మాత్రమే**
**గత రెండు క్వార్టర్లలో 80% వరకు చెల్లింపు**
**గత క్వార్టర్‌తో పోలిస్తే 30--35% కోత**
**జూనియర్ బ్యాండ్ ఉద్యోగులకు మాత్రం 100% బోనస్**
**జూన్ క్వార్టర్‌లో ౹జూ ఆపరేటింగ్ మార్జిన్ 24%కి తగ్గింపు**
**వార్షిక ఇంక్రిమెంట్లతో మార్జిన్లపై 170 బేసిస్ పాయింట్ల ప్రభావం**
**ఏఐ సామర్థ్యాల పెంపు కోసం భారీగా పెట్టుబడులు**
**వేరియబుల్ పేకు ఆఫీస్ హాజరు కూడా లింక్**
**85% హాజరు ఉంటేనే పూర్తి వేరియబుల్ పే**
**75--85% హాజరుకు 75%.. 60--75%కి 50% వేరియబుల్ పే**
**60% కంటే తక్కువ హాజరైతే వేరియబుల్ పే పూర్తిగా కట్**
**ఇన్ఫోసిస్ కూడా ఇదే క్వార్టర్‌లో వేరియబుల్ పేను 70%కి తగ్గించింది**

## ఇండియాలో మనిషికోలా న్యాయమా సుభాష్ చంద్ర రుణ సెటిల్మెంట్‌పై మాల్యా సంచలన పోస్ట్

**సుభాష్ చంద్రకు చెందిన రూ.22 వేల కోట్ల అప్పుల సెటిల్‌మెంట్‌పై చర్చ**
**కేవలం రూ.6.50 కోట్లకే సెటిల్ చేసుకునేందుకు చీజూు అనుమతి**
**మెజారిటీ క్రెడిటర్ల ఆమోదంతో రుణ పరిష్కారానికి గ్రీన్‌సిగ్నల్**
**ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ సహా పలు సంస్థల నుంచి అభ్యంతరాలు**
**ఈ వ్యవహారంపై విజయ్ మాల్యా తీవ్ర వ్యాఖ్యలు**
**తనకు చెల్లించాల్సిన రూ.6,203 కోట్లకు బదులుగా రూ.14,100 కోట్లు రికవరీ చేశారని మాల్యా వ్యాఖ్య**
**"భారత్‌లో రుణ పరిష్కార వ్యవస్థ అందరికీ ఒకేలా ఉందా?" అంటూ ప్రశ్న**
**కొందరు రుణగ్రహీతలు తక్కువ మొత్తంతో అప్పులు సెటిల్ చేసుకుంటున్నారని విమర్శ**
**ఈ అంశంపై మీడియా మౌనం వహిస్తోందని మాల్యా వ్యాఖ్యానించారు**



భారతదేశంలో చట్టాలు, న్యాయం ఒక్కొక్కరికీ ఒక్కోలా పనిచేస్తున్నాయా ఈ ప్రశ్న లేవనెత్తింది ఎవరో కాదు కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ అధినేత విజయ్ మాల్యా. అవును ప్రస్తుతం ఆయన ట్విట్టర్ వేదికగా చేసిన పోస్ట్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. తాను చెల్లించాల్సిన రూ. 6వేల 203 కోట్ల అప్పు కంటే అధికంగా రూ. 14వేల 100 కోట్లను వసూలు చేశారన్నారు. అంటే అప్పు కంటే డబుల్ పేమెంట్ బ్యాంకులు, ప్రభుత్వం రికవరీ చేసుకున్నాయని మాల్యా పేర్కొన్నారు. అయినప్పటికీ దేశంలో చాలామంది బకాయిదారులు మాత్రం తమ అప్పులను అతి తక్కువ భారాన్ని చెల్లించి సెటిల్ చేసుకుంటున్నారని, ఇదేనా భారతీయ రుణ పరిష్కార వ్యవస్థ అందించే న్యాయం? అంటూ వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఈ అంశంపై మీడియా కూడా మౌనం వహించడం గమనార్హం అంటూ తన పోస్టులో రాశారు మాల్యా.

వాస్తవానికి జీ మీడియా అధినేత సుభాష్ చంద్ర దివాలా వ్యవహారంలో నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్(చీజూు) ఇచ్చిన సంచలన తీర్పును మాల్యా తన పోస్టులో పరోక్షంగా ప్రస్తావిస్తూ అభినందనలు తెలిపారు. సుభాష్ చంద్రకు సంబంధించిన సుమారు రూ. 22 వేల కోట్ల అప్పులను కేవలం రూ. 6కోట్ల 50 లక్షలకు సెటిల్ చేసుకోవడానికి ట్రిబ్యునల్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం కార్పొరేట్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించింది. ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ వంటి సంస్థలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసినా, మెజారిటీ క్రెడిటర్ల ఆమోదం పేరుతో కోట్ల అప్పు లక్షల్లో తీరిపోవడంపై మాల్యా తనదైన శైలిలో స్పందించారు.



# సినిమా విజయం అందరికీ పండగే: 'ఇరుముడి'పై చిరంజీవి రివ్యూ

ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది 'ఇరుముడి'. రవితేజ ప్రధానపాత్రలో నటించిన ఈ సినిమాపై ఇప్పటికే పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపించగా.. తాజాగా అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ హిట్ సినిమాపై రివ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పెట్టిన క్యాప్షన్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. ఒక సినిమా విజయం సాధిస్తే పరిశ్రమలో అందరికీ పండగే అని చెప్పిన చిరు.. "ఈ పరిశ్రమ అందరిది.. ఏ కొందరిదో కాదు. మనం బతకాలి.. ఇతరులనూ బతికించాలి" అని పేర్కొన్నారు.ఇక 'ఇరుముడి' చిత్రబృందానికి చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. "నాకెంతో ఇష్టమైన సోదరుడు రవితేజకు అభినందనలు. సినిమాను మొదటి నుంచి చివరి వరకు పూర్తిగా ఆస్వాదించా. రవితేజ అద్భుతంగా నటించాడు. ఈ సినిమా బాధ్యతను దర్శకుడు శివ నిర్వాణ తన భుజాలపై వేసుకుని గొప్పగా తీర్చిదిద్దారు. సున్నితమైన భావోద్వేగాన్ని ఆవిష్కరించిన తీరు బాగుంది. బాలనటి నక్షత్రకు గొప్ప భవిష్యత్ ఉండాలని కోరుకుంటున్నా. 'ఇరుముడి'లో భాగమైన నటీనటులకు, టెక్నీషియన్స్‌కు, నిర్మాతలకు ప్రత్యేక అభినందనలు" అని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ చిత్ర విజయం అర్థమైనదని పేర్కొన్నారు. చిరు పోస్ట్‌పై రవితేజ స్పందించారు. 'అన్నయ్యా థాంక్యూ..' అంటూ హార్ట్ ఎమోజీలను జోడించి కృతజ్ఞతలు చెప్పారు.

**టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా 'ఇరుముడి'..**

విడుదలైన నాటి నుంచి థియేటర్స్ హౌస్ ఫుల్‌తో కళకళలాడుతుండగా, ఆరో రోజు కూడా అదే జోరు కొనసాగింది. కొన్ని థియేటర్‌లలో ప్రస్తుతం ఉన్న సినిమాను తీసేసి 'ఇరుముడి' వేయాలంటూ పలువురు ప్రేక్షకులు ఆందోళన చేస్తున్నారు. మరికొన్ని చోట్ల సీట్లు సరిపోక కుర్చీలు తెచ్చుకుంటున్నారు. కొన్ని హాళ్లలో ఏకంగా భజనలు చేస్తున్నారు. ఈ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# 'దసరా'కు 'రణబాలి'.. కొత్త రిలీజ్ డేట్ ఇదే



హైదరాబాద్: విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'రణబాలి' . టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. రష్మిక కథానాయిక. ఆర్నాల్డ్ వోస్లూ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీని సెప్టెంబరు 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు గతంలో మేకర్స్ ప్రకటించారు. అనివార్య కారణాలతో విడుదల వాయిదా పడింది.ఈ నేపథ్యంలో గురువారం చిత్ర బృందం కొత్త విడుదల తేదీని ప్రకటించింది. దసరా కానుకగా అక్టోబరు 16న 'రణబాలి'ని తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఇది 1854 - 1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతోన్న సినిమా. విజయ్ ఇందులో ఓ యోధుడి పాత్రలో అలరించనున్నారు. ఈ చిత్రానికి అజయ్ - అతుల్ సంగీతం అందిస్తున్నారు.పెళ్లి తర్వాత విజయ్-రష్మిక జోడీగా నటిస్తున్న సినిమా కావడం, 'ది మమ్మీ'లో విలన్‌గా చేసిన ఆర్నాల్డ్ ప్రతినాయకుడిగా చేస్తుండటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఇందులోని 'క్లైమాక్స్' సినిమాకు ప్రాణమని దర్శకుడు రాహుల్ ఇటీవల పంచుకున్నారు. కేవలం ఆ ఫైట్ కోసమే 16 రోజులు షూటింగ్ చేశారట. అందులోని డ్రామా, విజయ్-ఆర్నాల్డ్ మధ్య ఫైట్ అద్భుతంగా ఉంటుందని చెప్పారు.



# సంస్కృతి పట్ల గౌరవాన్ని దుస్తులతో కొలుస్తారా!


పండగ స్ఫూర్తి అనేది భావోద్వేగాలు, సంప్రదాయాలలో ఉంటుందని.. అంతేగానీ ఒక మహిళ వస్త్రధారణలో ఉండదని అంటోంది బాలీవుడ్ నటి కృతి సనన్. ఇటీవల ఆమె చేసిన రక్షాబంధన్ వాణిజ్య ప్రకటనపై సామాజిక మాధ్యమాల వేదికగా పలువురు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అందులో ఆమె రాఖీ పండగకు ధరించిన దుస్తులపైనా, పెంపుడు జంతువుకు రాఖీ కట్టడం గురించి నెటిజన్ల నుంచి విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలో వాటికి గట్టిగా బదులిస్తూ కృతి తాజాగా ఇన్‌స్టా స్టోరీలో ఓ పోస్ట్ పెట్టారు."మహిళలు ఏమి ధరించాలో చెప్పడం మనం ఎప్పుడు ఆపుతాం? ఏళ్ల తరబడి సంప్రదాయ ఫ్యాషన్ ఎంతో అభివృద్ధి చెందుతుంది. కానీ, ఇప్పటికీ ఒక మహిళ తన సంస్కృతి పట్ల చూపించే గౌరవాన్ని కేవలం ఆమె దుస్తులతోనే కొలుస్తున్నారు. సంస్కృతి, సంప్రదాయాలు ఆమె హృదయంలో ఉంటాయి. ఆమె నెక్‌లైన్‌లో కాదు! పండగల స్ఫూర్తి మనం ధరించే దుస్తులలో లేదు. సంప్రదాయాల పట్ల మనం కలిగి ఉండే భావోద్వేగాలు, వాటి అర్థంలో ఉంది. రాఖీ ఒక రక్షణ బంధం. నేనూ, నా సోదరి ఒకరికొకరం రాఖీ కట్టుకుంటాం. సోదరులు ఎలాగైతే ఒకరినొకరు కాపాడుకుంటారో మేమూ అదే స్థాయిలో మమ్మల్ని కాపాడుకోగలం. ఈ వాగ్దానం మాకు, మా కుక్కలకు కూడా వర్తిస్తుంది. ఏదేమైనా అవి మా కుటుంబమే కదా!" అని అందులో రాసుకొచ్చారు.

# రంభ ఊర్వశి మేనక... స్టెప్ వేస్తే తెల్లార్లూ వేడుక.. టైటిల్ సాంగ్




హైదరాబాద్: అల్లరి నరేశ్ కథానాయకుడిగా నటిస్తున్న కామెడీ ఫాంటసీ మూవీ 'రంభ ఊర్వశి మేనక'. సురభి కథానాయిక. చంద్రమోహన్ చింతాడ దర్శకత్వం వహిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ సంస్థలు కలిసి రూపొందిస్తున్న ఈ చిత్రానికి రాజేశ్ దండా, నిమ్మకాయల ప్రసాద్ నిర్మాతలు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబరు 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇందులోని టైటిల్‌ను సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. చైతన్ భరద్వాజ్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు సురేశ్ బనిశెట్టి సాహిత్యం అందించారు. అల్లరి నరేశ్‌తో కలిసి రాశీ సింగ్, విష్ణుప్రియ, ప్రిషా సింగ్ చిందులేశారు. ఇక ఈ చిత్రంలో వెన్నెల కిశోర్, నరేశ్ వీకే, శ్రీనివాస్‌రెడ్డి, మురళీధర్ గౌడ్ తదితరులు నటిస్తున్నారు.

# ప్రముఖ నటుడు నారాయణ కన్నుమూత



ప్రముఖ నటుడు జీవీ నారాయణ రావు (73) కన్నుమూశారు. ఆయన ఇకలేరనే విషాదకర వార్తను నటి కరాటే కల్యాణి సోషల్‌మీడియా వేదికగా వెల్లడించారు. నారాయణ రావు 100కు పైగా చిత్రాల్లో నటించారు. 1976లో కె.బాలచందర్ దర్శకత్వం వహించిన 'అంతులేని కథ' చిత్రంతో నటుడిగా పరిచయమైన ఆయన.. తొలి సినిమాకే ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు అందుకున్నారు. మద్రాస్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ తీసుకున్న నారాయణరావు.. రజనీకాంత్, చిరంజీవిలకు మంచి మిత్రుడే. 'అంతులేని కథ', 'ముత్యాల పల్లకి', 'అంగడి బొమ్మ', 'చిలకమ్మ చెప్పింది', 'గ్యాంగ్ లీడర్', హిట్లర్ వంటి సినిమాల్లో నటించారు. దేవాంతకుడు, ఇంటికో రుద్రమ్మ, యముడికి మొగుడు, పెళ్ళి నీకు శుభం నాకు సినిమాలను నిర్మించారు. నారాయణరావు మృతిపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సంతాపం తెలిపింది. నారాయణరావుకు ఒక కుమారుడు, కుమార్తె. ప్రస్తుతం ఇద్దరూ విదేశాల్లో ఉంటున్నారు.కృష్ణాజిల్లా కురుమద్దాలి గ్రామంలో జన్మించిన నారాయణ రావు బాల్యం, విద్యాభ్యాసం గుంతకల్లులో సాగింది. గిడుగు విశాలాక్షి వద్ద భరతనాట్యం, నటరాజ రామకృష్ణ వద్ద కూచిపూడి నృత్యం, ఎ.ఆర్.కృష్ణ వద్ద నటన నేర్చుకున్నారు. చదువుకునే రోజులలో మహమ్మద్ బీన్ తుగ్లక్, ప్రతాపరుద్రీయం, మంచుతెర తదితర నాటకాలలో నటించారు. దివంగత సినిమా నటులు కోట శ్రీనివాసరావు, నూతన ప్రసాద్, దేవదాస్ కనకాల తదితరులు నారాయణరావుకు రంగస్థల మిత్రులు. సినిమాలతో పాటు పలు టి.వి.సీరియళ్లలోనూ నారాయణ రావు నటించారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775